

మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

మంగళవారం 1 నవంబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 3

సూర్యాపేటలో ఘనంగా జాతీయ ఐక్యతా పరుగు







భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

భారతదేశ ఉక్కుమనిషి, దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా 'రన్ ఫర్ యూనిటీ' (జాతీయ ఐక్యతా పరుగు) నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా వద్ద జిల్లా ఎస్పీ కె. నరసింహ పరుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, యువత, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ ఉత్సాహంగా పరుగులో పాల్గొన్నారు. ఎస్పీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా నుంచి ఎస్పీ డిగ్రీ కళాశాల, కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా మీదుగా సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ వరకు ఐక్యతా పరుగు కొనసాగింది. అనంతరం సద్దుల చెరువు వద్ద ఏర్పాటు చేసిన వేదికపై సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి ఎస్పీ, పోలీసు సిబ్బంది, యువత తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ 1947కు ముందు భారతదేశం అనేక చిన్న చిన్న రాజ్యాలు, సంస్థానాలుగా విభజించబడి ఉండేదని, వాటన్నింటినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి అఖండ భారతదేశ నిర్మాణంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలోనూ ఆయన గొప్ప పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని గుజరాత్లో ఏక్తా నగరం నందు ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి కి నివాళులర్పించి పరేడ్ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం ఉద్దేశించి జాతి ఐక్యతను మంచి ప్రధాన మంత్రి గారు సందేశం ఇస్తారు. భారతదేశానికి యువత అతిపెద్ద సంపద అని, దేశ జనాభాలో సుమారు 65 శాతం మంది 30 ఏళ్లలోపు యువత ఉండటం గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఈ యువశక్తిని సద్వినియోగం చేసుకొని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువులో, ఉద్యోగార్థులు ఉద్యోగ సాధనలో, రైతులు వ్యవసాయ దిగుబడుల పెంపులో, ఉద్యోగులు తమ విధుల్లో మరింత ప్రతిభ కనబరచాలని సూచించారు. ప్రతి రంగంలో ఏటా అభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకు సాగితే, ఆ పురోగతి సమష్టిగా దేశాభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. మనకు దేశం ఏమిచ్చిందని ప్రశ్నించుకోవడం కంటే దేశానికి మనం ఏమి చేశామో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. వ్యక్తిగత అభివృద్ధి నుంచే దేశాభివృద్ధి ప్రారంభ మవుతుందని, తాత్కాలిక ఆనందాలు, సుఖాల కోసం విలువైన సమయాన్ని వృథా చేయకుండా దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన కోసం క్రమశిక్షణతో కష్టపడాలని యువతకు సూచించారు. మహానుభావులు బోధించిన విధంగా లక్ష్యాన్ని చేరుకునే వరకు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉండాలని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా పట్టుదలతో ముందుకు సాగాలని తెలిపారు. మన జీవితం కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసమే కాకుండా తల్లిదండ్రులు, కుటుంబం, సమాజం, దేశం కోసం ఉపయోగపడాలని అన్నారు. నేరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ సమాజ శ్రేయస్సు, దేశ సమగ్ర అభివృద్ధికి పాటుపడటమే మహనీయులకు అందించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ప్రసన్నకుమార్, డిఎస్పి నరసింహ చారి, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ శివ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, జానయ్య, ఎస్సైలు ఆర్ఎస్ఐలు పోలీసు అధికారులు సిబ్బంది, పోలీసు ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతున్న అభ్యర్థులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, యువత, పోలీసు కళాజాత బృందం, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యత కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. భారత ఉక్కుమనిషి , భారత తొలి ఉప ప్రధాన మంత్రి, తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "జాతీయ ఐక్యత దినోత్సవానికి" ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ యువకుడిగా ఉన్నప్పటినుండే భారతదేశ స్వాతంత్రం కోసం కృషి చేశారని, మహాత్మా గాంధీ పిలుపుమేరకు స్వాతంత్ర ఉద్యమంలో, సహాయ నిరాకరణ ఉద్యమంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ ల తో కలిసి భారతదేశ స్వాతంత్రం కోసం పని చేశారని, దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. భారతదేశం స్వాతంత్రం పొందిన తర్వాత సంస్థానాల విలీనం సందర్భంగా హైదరాబాద్ నిజాం సంస్థానాన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్ 1948 సెప్టెంబర్ 17న విలీనం చేసిన తీరును అందరూ స్మరణకు తెచ్చుకోవాలన్నారు. దేశ సమైక్యతను, సమగ్రతను ప్రతి ఒక్కరు కాపాడేందుకు కృషి చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. "రాష్ట్రీయ ఏక్తా దివస్" సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారందరి చేత జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, జడ్పీ సీఈవో శిరీష, డిఎస్ఓ మోహన్ బాబు, ఆర్డీవోలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

657 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు





భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

అర్హులైన ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే 319 ఇళ్లు మంజూరు చేయగా, రెండో విడతలో మరో 657 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. శనివారం సూర్యాపేటలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పట్టాలు పొందిన లబ్ధిదారులు వారం రోజుల్లో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి, 100 రోజుల్లో పూర్తి చేసుకోవాలని సూచించారు. 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. బేస్‌మెంట్, లింటెల్, రూఫ్ లెవల్ దశల్లో నిర్మాణ పురోగతిని బట్టి విడతల వారీగా నిధులు విడుదల చేస్తామని చెప్పారు. ప్రతి దశలో నిర్మాణ ఫొటోలను అధికా రులకు అందజేయాలని సూచించారు. వచ్చే జనవరి 26 నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకునేలా లబ్ధిదారులు కృషి చేయాలని కోరారు. ఇందుకు జిల్లా యంత్రాంగం, మున్సిపల్, హౌసింగ్ అధికారులు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. ఇళ్ల మంజూరు, నిర్మాణాల్లో అక్రమాలు, అవకతవకలను సహించబోమని హెచ్చరించారు.

పేదల సొంతింటి కల నిజం చేస్తాం

ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలన్నదే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్యాద అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీకి 657 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో పథకం అమలవుతోందని చెప్పారు. గతంలో మాజీ మంత్రి దివంగత దామోదర్ రెడ్డి హయాంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో నివసిస్తున్న వారు ఇప్పటికీ సంతోషంగా ఉన్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఇళ్లు మంజూరైన వారు కూడా నాణ్యమైన ఇళ్లు నిర్మించుకుని కుటుంబాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఇళ్ల నిర్మాణాలతో మేస్త్రీలు, కూలీలు, పెయింటర్లు, నిర్మాణ సామగ్రి వ్యాపారులకు ఉపాధి లభిస్తుందని, స్థానిక ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందని తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో కొత్త పెన్షన్ల కోసం సుమారు 3,100 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, అర్హులకు త్వరలో పెన్షన్లు అందిస్తామని వెల్లడించారు. అర్హులైన పేదలు, వృద్ధులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో టూరిజం శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు సర్వోత్తమ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వీణరెడ్డి, పిడి హౌసింగ్ జబ్బర్ మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, ఎఎంసి వైస్ చైర్మన్ గట్టు శ్రీను, ఫ్లోర్ లీడర్ వేణు గోపాల్, వెలుగు వెంకన్న కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



భానుపురి సూర్యాపేట

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపుతూ ప్రతిభ చాటాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు కే. అనుష, రవితేజ అన్నారు. శనివారం సూర్యాపేట



జిల్లా కేంద్రంలోని ఎంఎస్‌కే ప్రసాద్ క్రికెట్ స్టేడియంలో నారాయణ ప్రీమియర్ గేమ్స్‌ను వారు ప్రారంభించారు. ఈ పోటీల్లో కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, చెస్, క్యారమ్స్ తదితర క్రీడల్లో 8 టీములు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలను పెంపొందిస్తాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విజేతలకు మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణ రెడ్డి, ఏజీఎం రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవనీత, హరిత, సంజీవ్ కుమార్, నరేష్, దివ్య, సైదులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బొప్పాయి సాగుతో బంపర్ లాభాలు

-ఎల్నినో ఎఫెక్ట్‌ను తట్టుకొని పంట సాగు..
-డ్రిప్‌తో రూ.2.10 లక్షల నికర ఆదాయం
-2 ఎకరాల్లో 50 టన్నుల దిగుబడి.. పంట మార్పిడితో ఆదర్శంగా చింత్రియాల రైతు

భానుపురి /చింతలపాలెం

ఓ వైపు ఎండలు.. మరోవైపు వర్షాభావ పరిస్థితులు.. ఇంకోవైపు సాగునీటి కొరత.. అయినా ఆ రైతు వెనక్కి తగ్గలేదు. సంప్రదాయ పంటలకు స్వస్తి చెప్పి ఉద్యాన పంటల సాగుపై దృష్టి పెట్టాడు. తక్కువ నీటితో సాగు చేసే బొప్పాయిని ఎంచుకొని మంచి లాభాలు సాధించాడు. బిందు సేద్యాన్ని అందిపుచ్చుకొని రెండెకరాల్లో రూ.2.10 లక్షల నికర ఆదాయం పొందుతూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామానికి చెందిన షేక్ గాలే సాహెబ్.



రెండెకరాల్లో బొప్పాయి సాగు

గాలే సాహెబ్ తనకున్న రెండెకరాల భూమిలో బొప్పాయి సాగు చేపట్టాడు. వాతావరణ మార్పులు, ఎల్నినో పరిస్థితులు, నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని బిందు సేద్యం పద్ధతిని ఎంచుకున్నాడు. మొక్కల మొదళ్ల వద్దకే నేరుగా నీరు అందేలా డ్రిప్ విధానాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. దీంతో నీటి వృథా తగ్గడంతో పాటు పంటకు అవసరమైన తేమను అందించగలిగాడు. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పంటను సాగు చేశాడు.

50 టన్నుల దిగుబడి.. రూ.2.10 లక్షల లాభం

రెండెకరాల్లో ఎకరాకు 25 టన్నుల చొప్పున మొత్తం 50 టన్నుల బొప్పాయి దిగుబడి సాధించాడు. పంట సాగుకు రూ.90 వేలు ఖర్చు చేయగా.. విక్రయాల ద్వారా రూ.3 లక్షల స్థూల ఆదాయం పొందాడు. పెట్టుబడి, ఇతర సాగు ఖర్చులు పోను రూ.2.10 లక్షల నికర లాభం వచ్చినట్లు వివరించాడు. సంప్రదాయ సాగుతో పోలిస్తే డ్రిప్ విధానం తనకు అదనపు ఆదాయం తెచ్చిపెట్టిందని రైతు చెబుతున్నాడు.

డ్రిప్‌తో నీటి పొదుపు

నీటి కొరత ఉన్న సమయంలో బిందు సేద్యం ఎంతో ఉపయోగపడిందని గాలే సాహెబ్ తెలిపాడు. మొక్కలకు అవసరమైన నీటిని వేర్ల వద్దకే అందించడం వల్ల నీటి వినియోగం తగ్గిందని చెప్పాడు. ప్రభుత్వం అందిస్తున్న సూక్ష్మ సేద్య పథకాలతో రైతులకు పెట్టుబడి భారం తగ్గుతోందని, ఆధునిక పద్ధతులను ఇతర రైతులు కూడా అందిపుచ్చుకోవాలని సూచించాడు.

పంట మార్పిడితోనే మేలు

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు ఎంచుకోవాలని, నీటి లభ్యతను బట్టి ఉద్యాన పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూర్యాపేట జిల్లా ఉద్యాన శాఖ అధికారులు సూచిస్తున్నారు. బిందు, తుంపర సేద్య పద్ధతులతో నీటిని పొదుపు చేసుకుంటూ పంటల వైవిధ్యీకరణ చేపడితే రైతులు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

సూర్యాపేట జిల్లాలో జనగణన--2027 రెండో విడత శిక్షణ కార్యక్రమం

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్



శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో రెండో విడత జనాభా గణన-2027 శిక్షణ కార్యక్రమం లో జిల్లాలో ఛార్జ్ ఆఫీసర్స్ / అడిషనల్ ఛార్జ్ ఆఫీసర్స్ / జిల్లా అధికారులు పాల్గొన్నారు. 2వ రోజు శిక్షణ తరగతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత దేశంలో తొలిసారిగా జనగణన--2027ను డిజిటల్ విధానంలో నిర్వహించనున్న నేపథ్యంలో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఖచ్చితమైన జనాభా వివరాలను సేకరించడం ఈ కార్యక్రమంలో ప్రధాన అంశంగా నిలిచింది. డిజిటల్ విధానంలో సమాచార నమోదు, ఎన్యూమరేషన్ బ్లాకుల ఏర్పాటు, సబ్ బ్లాకుల విభజన, ఎన్యూమరేటర్లు మరియు సూపర్‌వైజర్ల కేటాయింపు వంటి అంశాలపై అధికారులకు శిక్షణ అందించారు. జనాభా గణన విధానాలు, సాంకేతిక అంశాలు, బ్లాకుల విభజన, సమాచార సేకరణ పై జిల్లా జనగణన ఇన్‌చార్జి ఇస్లావత్ హోబలాల్, మాస్టర్ ట్రైనర్ వై. జంగయ్య అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు జిల్లా జన గణన అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు (RDOs), తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వోణూం పాల్గొన్నారు. జిల్లా జనాభా గణన అధికారి (CPO) ఎల్. కిషన్ పల్గోన్నారు. జనాబా గణన రెండో విడతలో ప్రతి వ్యక్తికి సంబంధించిన జనాభా వివరాలను 40 ప్రశ్నల ద్వారా సేకరిస్తారు. కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాకుల పరిధిలో ప్రతి వ్యక్తి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం, బ్లాకుల విభజనను సక్రమంగా చేపట్టడం, డిజిటల్ విధానం లో సమాచారాన్ని నమోదు చేయడం, గణన ప్రక్రియను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయడంపై శిక్షణలో ప్రత్యేకంగా దృష్టి సారించ వలసినదిగా కోరినారు. జనాభా గణనలో సాధారణ గృహాలు, సంస్థాగత గృహాలు, నిరాశ్ర యుల వివరాలను సక్రమంగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని శిక్షణలో వివరించారు. ముఖ్యంగా 2027 ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి నిరాశ్రయుల జనాభాను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం గుర్తించి గణనలో చేర్చాల్సి ఉంటుం దని తెలిపారు. అర్హులైన ఏ ఒక్క వ్యక్తి కూడా జనాభా గణన నుంచి మినహాయించబడకుండా అధికారులు, ఎన్యూమ రేటర్లు, సూపర్‌వైజర్లు బాధ్యతతో పనిచేయాలని సూచిం చారు. జనాభా గణనకు ముందు 15 రోజుల పాటు స్వీయ గణన (Self Enumeration) ప్రక్రియ నిర్వహించ నున్నారు. ఈ ప్రక్రియలో ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయం గా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని జనగణన విజయవం తానికి సహకరించాలని అధికారులు కోరారు. జనగణన ద్వారా సేకరించే ఖచ్చితమైన జనాభా సమాచారం భవిష్య త్తులో ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల రూపకల్పనకు కీలకంగా ఉపయోగ పడుతుంది. జనగణన--2027 రెండో విడత జనగణనను తప్పులు లేకుండా, బాధ్యతయుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు కూడా చురుకుగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరినారు.

బీర సాగుతో రూ.2.40 లక్షల లాభం

భానుపురి /తుంగతుర్తి



నీటి ఎద్దడి.. వాతావరణ మార్పులు.. అనిశ్చిత వర్షాలు.. ఇవేవీ ఆ రైతును వెనక్కి తగ్గించ లేకపో యాయి. సంప్రదాయ పంటలకు భిన్నంగా ఆలోచించి బీర సాగుతో మంచి లాభాలు సాధిస్తు న్నాడు. ఆధు నిక సాగు పద్ధతులను అందిపుచ్చు కుని తోటి రైతు లకు ఆదర్శంగా నిలుస్తున్నాడు సూర్యా పేట జిల్లా తుంగతుర్తి మండలం రావులపల్లి ఎక్స్ రోడ్డుకు చెందిన గుగులోత్ భాస్కర్. భాస్కర్ తనకున్న 1.50 ఎకరాల్లో బీర పంట సాగు చేస్తున్నాడు. నీటి వృథాను అరికట్టేందుకు డ్రిప్ ఇరిగేషన్, నేలలో తేమను కాపా డేందుకు మల్చింగ్, తీగల పెరుగుదలకు ట్రెల్లిస్ విధా నాన్ని అమలు చేస్తున్నాడు. ఈ పద్ధతు లతో తక్కువ నీటితోనే పంట ను సమర్థంగా సాగు చేస్తున్నాడు. కలుపు సమస్య తగ్గడంతో పాటు పంట నిర్వహణ, కాయల కోత కూడా సులువుగా మారింది.

20 టన్నుల దిగుబడి

ఆధునిక పద్ధతులతో సాగు చేసిన భాస్కర్ ఇప్పటి వరకు 20 టన్నుల బీర దిగుబడి సాధించాడు. పంట విక్రయాల ద్వారా రూ.4 లక్షల ఆదాయం పొందగా, సాగుకు రూ.1.60 లక్షలు ఖర్చయ్యాయి. అన్ని ఖర్చులు పోను ఇప్పటివరకు రూ.2.40 లక్షల నికర లాభం వచ్చినట్లు తెలిపాడు. పంట దిగుబడి, మార్కెట్ పరిస్థితులను బట్టి మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

సొంత వాహనంలో మార్కెట్‌కు

పంట సాగుతోనే సరిపెట్టుకోకుండా మార్కెటింగ్ లోనూ భాస్కర్ ప్రత్యేకత చాటుతున్నాడు. బీర కాయ లను తన సొంత వాహనంలో వరంగల్ మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయిస్తున్నాడు. దీంతో మధ్య వర్తులపై ఆధారపడకుండా పంటకు తగిన ధర పొందడంతో పాటు రవాణా ఖర్చులను కూడా తగ్గించు కుంటు న్నాడు.

కూరగాయల సాగుతో నిత్యం ఆదాయం

వరి సాగుతో పోలిస్తే కూరగాయల సాగు ద్వారా తరచూ ఆదాయం పొందే అవకాశం ఉంటుందని భాస్కర్ చెబుతున్నాడు. డ్రిప్, మల్చింగ్, ట్రెల్లిస్ పద్ధతులను పాటిస్తే నీటి కొరత ఉన్న పరిస్థితుల్లోనూ మంచి ఫలితాలు సాధించవచ్చని అంటున్నాడు. పంటల మార్పిడి, నీటి పొదుపు పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని సూచిస్తున్నాడు.

ఉద్యాన శాఖ సూచన:

నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ పంటల వైవిధ్యీకరణ చేపట్టాలని సూర్యాపేట జిల్లా ఉద్యాన శాఖ అధికారులు సూచిస్తున్నారు. బిందు సేద్యం, మల్చింగ్ వంటి ఆధునిక పద్ధతులతో సాగు ఖర్చులు తగ్గించుకుని, స్థిరమైన ఆదాయం పొందవచ్చని చెబుతున్నారు.

పిడుగుపాటుతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం.

భానుపురి /పెన్ పహాడ్



శుక్రవారం పెన్ పహాడ్ మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి ధూపని నాగరాజు కుటుంబానికి తన వంతుగా కాంగ్రెస్ నాయకులు 18 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ వూ ర రామ్మూర్తి యాదవ్ 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం మాచారం గ్రామంలోని నాగరాజు ఇంటి వద్ద ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. గొర్రెల మేకల పెంపకాన్ని ఉపాధిగా చేసుకొని జీవిస్తున్న యాదవులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తున్న యాదవుల కుటుంబాలను ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనేఎక్స్గ్రేషన్ అందజేయాలని కోరారు.

దేశ చరిత్రలో చెరగని సంతకం.. ఇందిరాగాంధీ



భానుపురి /సూర్యాపేట టౌన్

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం తన నివాసంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఫరూఖ్, పాలగాని కృష్ణ, తండు శ్రీనివాస్, బంటు చొక్కయ్య, యట వెంకన్న, నేరేళ్ల మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ నిర్ణయాలు దేశ ప్రగతికి పునాది



భానుపురి /సూర్యాపేట టౌన్

దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తీసుకున్న నిర్ణయాలు పునాదిగా నిలిచాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం విద్యానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, భూ సంస్కరణలు, 20 సూత్రాల కార్యక్రమం ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. హరిత విప్లవానికి ప్రోత్సాహం అందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశారని, 1971 యుద్ధంలో దేశానికి చారిత్రాత్మక విజయాన్ని అందించారని కొనియాడారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. గతంలో సూర్యాపేటలో కాంగ్రెస్ పాలనలో సుమారు 6 వేల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి అందించామని తెలిపారు. దేశానికి ఆమె చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామానుజన్ గణిత ఒలంపియాడ్ 2026లో నత్తా చాటిన జయ



భానుపురి /సూర్యాపేట టౌన్

రామానుజన్ గణిత అకాడమి – రామచంద్రాపురం వారు నిర్వహించిన గణిత ఒలంపియాడ్లో జయ స్కూల్ సూర్యాపేట నుండి 94 మంది విద్యార్థులు రెండవ లెవెల్కు అర్హత సాధించారని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు.5వ తరగతి నుండి 13 మంది విద్యార్థులు,6వ తరగతి నుండి 11 మంది విద్యార్థులు, 7వ తరగతి నుండి 17 మంది విద్యార్థులు,8వ తరగతి నుండి 19 మంది విద్యార్థులు,9వ తరగతి నుండి 19 మంది విద్యార్థులు, 10వ తరగతి నుండి 15 మంది విద్యార్థులు అర్హత సాధించారు. పాఠశాలలో గణితంపై నిర్వహించే వివిధ కార్యక్రమాలు, వర్క్షాపులు మరియు అత్యుత్తమ ప్రోగ్రామ్ ద్వారా టాలెంటెస్టులలో విజయం సాధిస్తున్నారని తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, తోడ్పడిన తమఉపాధ్యాయ బృందాన్ని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ డైరెక్టర్లు జెల్లా పద్మ బింగి జ్యోతి అబినందించారు. తమకు సహాయ సహకారాలు అందిస్తున్న తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గ్రామగ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించండి

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైన విప్లవ యోధుల త్యాగాలను స్మరించు కుంటూ, వారి ఆశయాల సాధన కోసం నవంబర్ 1 నుండి 9వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామగ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. నవంబర్ 1వ తేదీన కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య 50వ వర్ధంతి సందర్భంగా, అలాగే నవంబర్ 9వ తేదీన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, నీలం రామచంద్రయ్య, జంపాల చంద్ర శేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, గొట్టెముక్కుల జానకిరామిరెడ్డి తదితర విప్లవకారుల సంస్మరణ సభలు నిర్వహించాలని కోరారు. అనేకమంది విప్లవకారులను బూటకపు ఎన్‌కౌంట ర్లలో హత్య చేశారని పేర్కొన్నారు. కామ్రేడ్ పొట్ల రామ నర్సయ్యను 1976 నవంబర్ 1న నాటి నిరంకుశ కాంగ్రెస్ ప్రభుత్వం బూటకపు ఎదురుకాల్పుల్లో హత్య చేసిందని తెలిపారు. భూస్వామ్య, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పేదలు , రైతులు, కూలీలు, కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప విప్లవ నాయకుడు కామ్రేడ్ పొట్ల రామ నర్సయ్య అని పేర్కొన్నారు. అదేవిధంగా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విప్లవోద్యమ నిర్మాణానికి, ప్రజా ఉద్యమాల అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన నాయ కత్వంలో అనేక పోరాటాలు నిర్మితమై ప్రజల హక్కుల సాధ నకు బాటలు వేశాయని గుర్తుచేశారు.



భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుంచి నేటి వరకు అనేక తరాల విప్లవకారులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, భూస్వామ్య, పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి అమరులయ్యారని పేర్కొన్నారు. అమర వీరుల త్యాగాలు వృథా కాకుండా, వారు కలలుగన్న సమ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కావున జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, రైతులు, కూలీలు, కార్మికులు, విద్యార్థులు, యువకులు, మహిళలు అమరవీరుల సంస్మరణ సభలను గ్రామగ్రామాన నిర్వహించాలని కోరారు. అమరవీరుల జీవితాలు, త్యాగాలు, పోరాట స్ఫూర్తిని ప్రజలకు వివరించి, వారి ఆశయాల సాధన కోసం ప్రజలను చైతన్య పరచాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కునుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్, పీవైఎల్ నాయకులు పోలేబోయిన కిరణ్, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేశోస్ మధు, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు దాసరి శీను తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో అపరిశుభ్రత, దుర్వాసనతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన అనంతరం ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజూ వందలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం వస్తున్నారని, కానీ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు లేకపోవడం,కనీస పారిశుద్ధ్య ప్రమాణాలు పాటించకపోవడం వల్ల రోగులు మరింత ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు. ఆసుపత్రి పరిసరాల్లో డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, మురుగునీటి సమస్యలు, వార్డుల్లో అపరిశుభ్రత, దుర్వాసన వెదజల్లడం వంటి సమస్యలతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై అధికా రులు ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రభు త్వం కోట్లాది రూపాయలు వైద్యరంగానికి ఖర్చు చేస్తున్నామని గొప్పలు చెప్తున్న పాలకులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బం దులు పడుతుంటే ఈ పాలకులు ఎం చేస్తున్నారని ప్రశ్నించారు . రక్త పరీక్షల రిపోర్టు రెండు,మూడు రోజులకు రావడం వల్ల రోగం ఏందో అర్థంకాక ట్రీట్మెంట్ జరగడం లేదన్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో లేక పోవడం వల్ల, బయట మెడికల్ షాప్ లో కొనలేక పేద ప్రజలు



ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పరీక్షలకు సంబంధించిన అన్ని పరికరాలు లేక బయట చేయిం చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. రాత్రి వేళల్లో డాక్టర్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చికిత్స తర్వాత రోగుల దగ్గర నుండి బలవతంగా డబ్బులు వసూలు చేసే వారిని ఉద్యగం నుండి తీసివేయాలన్నారు.అదే విధంగా రోగులకు నాణ్యమైన పాలతో పాటు పెట్టాల్సిన నాణ్యమైన ఆహారం కూడా అందించకుండా ఉన్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి సమస్యల నిలయంగా మారకూడదని, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు భీమనపల్లి ప్రకాష్, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాతా, జిల్లా నాయకులు ఐతరాజు పద్మ, కట్ట కల్పన,పద్మ,రహమతి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

భానుపురి/సూర్యాపేట టౌన్

శనివారం జిల్లా కేంద్రం ధర్మ బిక్షశీ భవనం నందు ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా జెండాను ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 1920లో అక్టోబర్ 31న ఆవిర్భవించిన ఏఐటీయూసీ ఈ దేశానికి పూర్తి స్వాతంత్ర్యం కావా లని పోరాటం చేసిన మొట్టమొదటి యూనియన్ అని ఆయన గుర్తు చేశారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక మైన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి కనీస వేతనం రూ. 26,000/- గా నిర్ణ యించి అమలు చేయాలన్నారు. 8 గంటల పని విధా నాన్ని అమలు చేయాలి. పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ పై ఉన్న సీలింగ్ ను ఎత్తివేయాలి. కనీస పెన్షన్ రూ. 10,000/- ఇవ్వాలి. ఎస్ పి ఎం లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించి సమస్యలు పరిష్క రించాలి.సివిల్ సప్లై హమాలీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి ఆర్టీసీని ప్రభుత్వం లో విలీనం చేయాలి ఆటో, హమాలీ వంటి అసం ఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు


AITUC
AITUC
AITUC